ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పెద్దపల్లి
జిల్లా వార్తలు
5★
మంగళవారం 16 జూలై 2024



ఓదెల మల్లన్న క్షేత్రంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

- కన్నుల పండువగా అగ్నిగుండం, పెద్దపట్నం

7



మల్లన్న క్షేత్రంలో అగ్నిగుండం దాటుతున్న భక్తులు



రైతు రుణమాఫీకి మార్గదర్శకాలు

- ఒక్కోరైతు కుటుంబానికి రూ. 2 లక్షలు రుణ మాఫీ
- ఒకేసారి జమ చేయనున్న ప్రభుత్వం
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

ఎవరెవరికి పంట రుణాలు మాఫీ చేస్తారు.. ఆదాయ పన్ను చెల్లింపు దారులకు రుణ మాఫీ వర్తించదట కదా.. ఒకేసారి రుణ మాఫీ చేయరట కదా.. ఇలా పలు ఊహాగానాలతో ఆందోళన చెందుతున్న రైతులు ప్రభుత్వం ఎప్పుడు రుణ మాఫీ మార్గదర్శకాలను విడుదల చేస్తుందా అని ఎదురు చూశారు. సోమవారం ప్రభుత్వం రుణ మాఫీ కోసం విడుదల చేసిన జీవో 567లో ఉన్న అంశాలతో రైతులు ఊరట చెందారు. ఆగస్టు 15వ తేదీ లోపు ఒకేసారి రుణమాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారం సందర్భంగా రాష్ట్రంలో ఉన్న ప్రధాన దేవాలయాల్లో కొలువుదీరిన దేవుళ్ల సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఆ మేరకు రుణ మాఫీ చేసేందుకు ప్రభుత్వం అందుకు కావాల్సిన డబ్బులను ఖజానాలో జమ చేస్తున్నది. ఆరోహణ క్రమంలో ఆగస్టు 15వ తేదీ లోపు ఒకేసారి పంట రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. ఈ క్రమంలో ఎవరెవరికి పంట రుణాలను మాఫీ చేస్తారనే విషయమై నలుగురు రైతులు కలిసిన చోట చర్చించుకుంటున్నారు. ఈ పథకంపై సోషల్ మీడియాలో పలు వార్తలు చక్కర్లు కొట్టాయి. ఆదాయ పన్ను చెల్లించే వారికి రుణ మాఫీ వర్తించదని, ఒకేసారి రుణ మాఫీ చేయరట అని, కుటుంబంలో ఒక్కరికి మాత్రమే రుణ మాఫీ చేస్తారట.. ఇలా అనేక ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల్లో అవేమి లేకపోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

2018 డిసెంబరు 12వ తేదీ నుంచి 2023 డిసెంబరు 9వ తేదీ వరకు స్వల్పకాలిక పంట రుణాలు పొందిన వారు, రెన్యూవల్ చేసుకున్న వాళ్లు, బకాయిపడ్డ వారికి రుణమాఫీకి అర్హులని పేర్కొన్నారు. ఆ రుణాల సొమ్మును నేరుగా రైతుల ఖాతాల్లో డీబీటీ పద్ధతిలో జమ చేయనున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో రుణాలు పొందిన రైతులకు సంబంధించి డీసీసీబీలో గానీ, బ్యాంకు బ్రాంచిలో జమ చేస్తే ఆ బ్యాంకులు పీఏసీఎస్‌లో ఉండే రైతు ఖాతాలో జమ చేయనున్నారు. కుటుంబానికంతటికీ రెండు లక్షల రూపాయల వరకు అసలు, వడ్డీ కలిపి రుణ మాఫీ చేయనున్నామన్నారు. ఒక ఇంట్లో వేర్వేరు భూముల పట్టాలు కలిగి ఉన్న భార్య, భర్త, పిల్లలు ఆ భూములపై పంట రుణాలు పొందినట్లయితే అసలు, వడ్డీ కలిపి రెండు లక్షలకు మించకుండా రుణ మాఫీ చేయనున్నారు. ముందుగా మహిళలకు, ఆ తర్వాత పురుషులకు వర్తింపజేయనున్నారు. ఒకే భూమిపై రెండు బ్యాంకుల్లో రుణాలు తీసుకుంటే ఒకదానికి మాత్రమే వర్తించ నున్నది. ఆదాయ పన్ను చెల్లింపు దారులకు కూడా రుణ మాఫీ పథకం వర్తించనున్నది. కంపెనీలు, సంస్థల పేరిట పంట రుణాలు పొందిన వారికి రుణమాఫీ వర్తించదని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘా ల్లో రుణాలు పొందితే మాత్రం రుణ మాఫీ వర్తించనున్నది. పునర్ వ్యవస్థీకరించిన, రీ షెడ్యూల్ చేసిన పంట రుణాలకు రుణ మాఫీ వర్తించదని ప్రభుత్వం పేర్కొంది. అసలు, వడ్డీ కలిపి పంట రుణాలు పొందిన రైతులు ముందుగా ఆ మొత్తాన్ని బ్యాంకులో చెల్లించిన తర్వాత ఆ రైతులకు ప్రభుత్వం వారి ఖాతాలో రెండు లక్షల రూపాయలు జమ చేయనున్నది.

బంగారం తాకట్టు రుణాలపై లేని స్పష్టత..

రైతు కుటుంబాలను ఆహారభద్రత కార్డుల డేటా బేస్ ఆధారంగా గుర్తించనున్నారు. రైతుల పంట రుణాలను ఆధార్, పట్టాదారు పాసు పుస్తకాల డేటా బేస్ ఆధారంగా గుర్తించాలని ప్రభుత్వం బ్యాంకు అధికారులను ఆదేశించింది. బ్యాంకుల వారీగా రైతులు పొందిన రుణాలకు సంబంధించి రెండు రకాల ప్రొఫార్మాల్లో వివరాలను నమోదు చేసి పంపించాలని ప్రభుత్వం బ్యాంకర్లను ఆదేశించింది. అయితే బంగారం తాకట్టు పెట్టి తెచ్చిన రుణాల ప్రస్తావన మార్గదర్శకాల్లో పేర్కొనకపోగా, రైతుల వివరాల కోసం బ్యాంకర్లకు జారీ చేసిన ప్రొఫార్మాలో పంట రుణాలా, వ్యవసాయ గోల్డ్ లోనా అనే అంశమై వివరాలు అడిగింది. రాష్ట్ర వ్యాప్తంగా పంట రుణాల మాఫీ 31 వేల కోట్ల వరకు ఉంటాయని ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేసింది. అయితే పెరగవచ్చు, తగ్గవచ్చు అని అధికారులు చెబుతున్నారు. జిల్లాలో రైతులకు 800 నుంచి వెయ్యి కోట్ల రూపాయల వరకు రుణాలు మాఫీ కావచ్చని జిల్లా వ్యవసాయ శాఖ, బ్యాంకు అధికారులు అంచనా వేస్తున్నారు.



సమస్యలు పరిష్కరించాలని పెన్షనర్ల ఆందోళన

పెద్దపల్లి, జూలై 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఆవరణలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ పెన్షనర్లకు బకాయిపడ్డ నాలుగు కరువు భత్యాల సొమ్మును విడుదల చేయాలని, ఈహెచ్‌ఎస్ ద్వారా అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యాన్ని అందించాలన్నారు. ఈహెచ్‌ఎస్‌ను రిటైర్డ్ యూనివర్శిటీ, కాలేజీ టీచర్లు, జీహెచ్‌ఎంసీ, ఎయిడెడ్ పాఠశాలల పెన్షనర్లకు వర్తింపజేయాలని, ప్రతి జిల్లాలో రెండు, హైదరాబాద్‌లో నాలుగు వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. మెడికల్ రీ ఇంబర్స్‌మెంట్‌ను 3 నెలల్లో చెల్లించాలని, గత ప్రభుత్వం మంజూరు చేసిన 5 శాతం ఐఆర్ పెంపును 20 శాతం పెంచాలని, 398 రూపాయల వేతన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్ ఇచ్చి పెన్షనరీ ప్రయోజనాలను వర్తింపజేయాలన్నారు. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు ఒక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలని, పెన్షనర్లకు తిరిగి చెల్లించే కమ్యుటేషన్ విలువను 15 ఏళ్లకు బదులు 12 ఏళ్లకు కుదించాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ప్రత్యేక ఇన్‌సెంటివ్ ఇవ్వాలని, హైదరాబాద్‌లో పెన్షనర్ల భవన నిర్మాణానికి 1000 గజాల భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర పరిశీలకులు వీరగోని పెంటయ్య, వి చక్రపాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మారావు, సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు బి డేనియల్, ప్రధాన కార్యదర్శి ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

కాలానుగుణంగా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలి

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పెద్దపల్లి రూరల్, జూలై 15: మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన ఒడవడికతో నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో న్యాక్ ద్వారా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తీసుకున్న విద్యార్థులకు కుట్టు మిషన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే విజయరమణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు కుట్టు మిషన్‌లు, సర్టిఫికేట్‌లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గున్నాల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు నూగిళ్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, న్యాక్ ఏడి రమేష్, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

జూలపల్లి, జూలై 15. మండలంలోని కాచాపూర్ గ్రామం నుంచి నిట్టూరు గ్రామం వరకు 12 కోట్ల రూపాయలతో నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేకంగా కృషిచేస్తోందన్నారు. 6.50 కోట్ల రూపాయలతో మండల కేంద్రంలో గల హుస్సేన్ మియా వాగుపై వంతెన నిర్మాణాన్ని పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతీ హామీని తమ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, మాజీ జడ్పీటీసీ బొద్దుల లక్ష్మీనర్సయ్య, మాజీ సర్పంచ్ దారబోయిన నర్సింహాయాదవ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

పెద్దపల్లిటౌన్, జూలై 21: ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే దరఖాస్తులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను హెచ్చరించారు. సోమవారం అదనపు కలెక్టర్ కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. అనంతరం శ్యామ్‌ప్రసాద్‌లాల్ మాట్లాడుతూ గతంలో ప్రజావాణిలో అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్లనే సమస్యలు పరిష్కారం కావడంలేదని వాటిపై దృష్టి సారించాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం అయినప్పుడే ప్రజావాణి కార్యక్రమానికి అర్థం ఉంటుందన్నారు. ప్రజావాణి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను త్వరగా పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉంచరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతీవారం స్వీకరించిన దరఖాస్తు అదే వారంలో పరిష్కరించాలన్నారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి శివారులో డి-83 కాలువపై నిర్మించిన బ్రిడ్జిపై అధిక లోడ్‌తో వాహనాలు పోవడం వల్ల దెబ్బతిని ప్రమాదకరంగా మారిందని, భారీ వాహనాలు వెళ్లకుండా నియంత్రించాలని రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు జాపతి రాజేష్ పటేల్ అధికారులను కోరారు. రామగుండం మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో గల సర్వే నంబర్ 69లో 2.20 ఎకరాల భూమిలో తనకు ఐదు గుంటల భూమిని కమటం ఆగయ్య విక్రయించారని హన్మాండ్ల లావణ్య తెలిపారు. రెండెకరాల భూమిని కొనుగోలు చేసిన వారు వెంచర్ ఏర్పాటు చేశారని, తమ భూమి హద్దులు చూపించాలని అదనపు కలెక్టర్‌ను కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీ



రిజిస్టర్లను పరిశీలిస్తున్న డీఏవో

మంథని, జూన్ 15: పట్టణంలో పలు ఎరువులు, పురుగు మందులు, విత్తనాల దుకాణాల్లో జిల్లా వ్యవసాయ అధికారి దోమ అదిరెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. స్టాక్ రికార్డులను పరిశీలించారు. అనుమ తి లేని ఎరువులు, పురుగుల మందులు అమ్మవద్దని సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి మోహన్‌ఉన్నారు.

కమాన్‌పూర్: మండలంలో రైతులకు సరిపడా ఎరువులు ఉన్నాయని, వ్యాపారులు కావాల్సి ఎరువుల కృతిమ కొరత సృష్టిస్తే కఠినచర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పలు ఎరువుల, మందుల దుకాణాలను తనిఖీ చేశారు. రికార్డులో ఉన్న స్టాక్, గోదాముల్లో ఉన్న సరుకులు సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించారు. అధిక ధరలకు ఎరువులు, పురుగు మందులు, విత్తన విక్రయించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేని ఎరువులు, మందులు విక్రయించవద్దని సూచించారు.

రామగిరి: మండలంలోని ఎరువుల వ్యాపారులు యూరియా కృత్రిమ కొరతను సృష్టిస్తే కఠిన చర్యలు చేపడతామని ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి ప్రమోద్‌కుమా ర్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని బేగంపేట్, కల్వచర్ల, రత్నాపూర్ గ్రామాల్లోని షాప్‌లను తనిఖీ చేపట్టారు. షాపుల్లో రికార్డులు పరిశీలించి గోదాంల్లో నిల్వల ను పరిశీలించారు. ప్రభుత్వం ధరలకే అమ్మకాలు కొనసాగించాలని సూచించారు.

ప్రహరీ కూల్చివేత

కోల్‌సిటీ, ఆగస్టు 15: గోదావరిఖని ప్రశాంత్‌నగర్‌లో అక్రమంగా నిర్మించిన ప్రహరిని సోమవారం రామగుండం నగరపాలక సంస్థ కూల్చివేసింది. కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాసరావులు ఈ నిర్మాణాలను జేసీబీతలో కూల్చివేయించారు.

అల్లీపూర్‌లో ప్రత్యేక వైద్య శిబిరం





అల్లీపూర్‌లో జ్వర బాధితులకు పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు, ఎలిగేడు మండలం ధూళికట్టలో..

సుల్తానాబాద్, జూన్ 15: జ్వరాలతో బాధపడుతున్న మండలంలోని అల్లీపూర్ గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం అవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో గర్రెపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనుదీప్ ఆధ్వర్యంలో పలువురు డాక్టర్లు, సిబ్బంది జ్వరాలతో బాధపడుతున్న వారందరికీ పలు రకాల పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా టెస్టులను చేశారు. 142 మందికి బీపీ, షుగర్‌తో పాటు జ్వరాలకు సంబంధించిన పరీక్షలు చేయగా, జ్వర తీవ్రత ఎక్కువగా ఉన్న తొమ్మిది మందిని సుల్తానాబాద్ ప్రభుత్వ అసుపత్రిలో చేర్పించాలని సూచించారు. గ్రామంలో ఐదారు రోజులుగా గ్రామస్థులు జ్వరాలతో బాధపడుతున్న విషయాన్ని, సుల్తానాబాద్ అస్పత్రిలో చేరి చికిత్సలు పొందుతున్న నేపథ్యంలో వైద్య అరోగ్య శాఖ జిల్లా అదికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ గ్రామంలో పర్యటించి పలువురు డాక్టర్ల ఆధ్వర్యంలో జ్వరాలతో బాధపడుతన్న వారిని గుర్తించారు. గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత పాటించాలని తక్షణమే వైద్య చికిత్సలు పొందాలన్నారు. ప్రజలకు అందుబాటులో సుల్తానాబాద్, గర్రెపల్లి ప్రభుత్వ అసుపత్రులు ఉన్నాయని వాటిలో చేరి చికిత్సలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు అనుదీప్, సంతోష్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, రాజేశ్వరి, రేగడిమద్దికుంట, కనుకుల ఎల్‌హెచ్‌పీలు, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

ఎలిగేడు, జూలై 15: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాస్కర్‌రావు అన్నారు. మండలంలోని ర్యాకల్‌దేవ్‌పల్లి స్పెషల్ శానిటేషన్ ప్రోగ్రాంతో పాటు ధూళికట్టలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి పలువురు అనుమానితులకు జ్వర పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాస్కర్‌రావు ఆకస్మికంగా గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో ధూళికట్టలో అతిసారం సోకి పలువురు అస్వస్థతకు లోనయ్యారని దాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుత సీజన్‌లో రకరకాల వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని అందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాన్నారు. తాగునీరు వేడిచేసి చల్లార్చిన తర్వాత నీటిని తాగాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో అనిల్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నిస్సిక్రిష్టాన, సీహెచ్‌వో విజేందర్‌రాజు, స్పెషల్ ఆఫీసర్ ఉమాపతి, సూపర్‌వైజర్లు లక్ష్మణ్, నాగరాణి, రాజేశ్వరిదేవి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మల్యాలలో వైద్య శిబిరం

కాల్వశ్రీరాంపూర్: మండలం మల్యాలలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పలువురి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని, తమ చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన చారి, ఎంపీవో సుదాటి గోవర్ధన్, డాక్టర్ మహేందర్, కార్యదర్శి పుల్లూరి సాగర్, వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశావర్కార్లు పాల్గొన్నారు.



మల్యాలలో పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేశాం

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

రామగిరి, జూలై 15: రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేశామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మండలంలోని రత్నాపూర్‌లో 4.16లక్షలతో విద్యుత్ ఉపకేంద్రం, పన్నూరు గ్రామపంచాయతీ పరిధీలో రూ.3.5 లక్షలతో నిర్మాణం చేపట్టిన కస్తూర్బా నూతన భవనాలను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. అనంతరం మంత్రి మట్లాడారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం సింగరేణి సహకారంతో నాలుగు కోట్ల 16లక్షలతో నిర్మాణం చేసుకున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిరంతరాయ విద్యుత్ సరఫరాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కంటే అధిక స్థాయిలో అవసరం ఏర్పడుతున్న క్రమంలో రైతులకు, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇతర రాష్ట్రాలతో పాటు గ్రిడ్ నుంచి సైతం విద్యుత్ కొనుగోలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. చిన్నపాటి సాంకేతిక సమస్యల వల్ల కలిగే విద్యుత్ అంతరాయాలను సైతం ప్రతిపక్ష నాయకులు రాజకీయం చేయడం దురదృష్టకరమన్నారు. రత్నాపూర్ గ్రామంలో నెలకొనే ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ప్రజలకు ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉత్పన్నం కావద్దనే ఉద్దేశంతో సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మరో తొమ్మిది సబ్‌స్టేషన్‌ల నిర్మాణాలకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రత్నాపూర్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేశామన్నారు. గ్రామానికి చెందిన మహిళలు మరిన్ని ప్రతిపాదనలు చేశారని వాటిపై సైతం దృష్టి సారిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ, కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపుకలెక్టర్ అరుణ, ఆర్డీవో హనుమానాయక్, పెద్దపల్లి విద్యుత్‌శాఖ ఎస్‌ఈ సుదర్శన్, డీఈవో మాధవి, మంథని డీఈ ఈశ్వర్‌ప్రసాద్, ఏఈ మోహన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

● ఆలయాల్లో ప్రత్యేక పూజలు..

మండలంలోని సెంటినరీకాలనీ మేకల మార్కెట్‌లోని శ్రీరామాంజనేయ స్వామి, ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని ఎస్‌అండ్‌పీసీ కార్యాలయంలోని త్రయంబకేశ్వర ఆలయాల్లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యేక పూజాల్లో పాల్గొన్నారు. 101 కొబ్బరికాయాలను కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జీఎం కార్యాలయంలోని సిబ్బంది మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణకు శాలువ, పూలదండలతో ఘనంగా సత్కరించారు.

● మంత్రికి గీత కార్మికుల సత్కారం

తాటి, ఈత చెట్లు ఎక్కేటప్పుడు గీతకార్మికులకు జరిగే ప్రమాదాల నివారణకు ప్రభుత్వం నిపుణులతో తయారు చేయబడిన కాటమయ్య రక్షణ కిట్లను అందించడంపై కృతజ్ఞతతో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణకు కల్వచర్ల గ్రామానికి చెందిన గీతకార్మికులు శాలువలతో ఘనంగా సత్కరించారు.

ఎన్టీపీసీ ఎస్ఐగా కె సతీష్



జ్యోతినగర్, జూలై 15: ఎన్టీపీసీ ఎస్ఐ(ఎస్‌హెచ్‌వో)గా కె సతీష్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. రామగుండం ఎస్ఐగా పనిచేస్తున్న సతీష్‌ను ఎన్టీపీసీకి బదిలీ చేశారు. ఎన్టీపీసీ ఎస్ఐగా పని చేస్తున్న ఉదయ్‌కిరణ్‌ను బదిలీ (వీఆర్) చేశారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

కోల్‌సిటీ, జూలై 15: గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్‌పై తప్పుడు కేసు నమోదు చేశారంటూ సోమవారం గోదావరిఖని కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. తప్పుడు కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జవ్వాజి శ్రీనివాస్, రామటెంకి శ్రీనివాస్, గోషిక ప్రకాష్, పులిపాక ప్రవీణ్ కుమార్, బాస అనురాధ, చందాల శైలజ, పూర్మ శ్రీనివాస్, ఇరుగురాళ్ల సంతోష్, ఆసంపల్లి రవీందర్, మాదాసు శ్రీనివాస్, గుర్రాల రాజశేఖర్ పాల్గొన్నారు.



విధులు బహిష్కరించి మాట్లాడుతున్న న్యాయవాదులు

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS


CHANGE OF NAME
I, BANOTH JAYASREE W/o. JARIPULA VENKATESWARLU, R/o. 2-153/V, Venkatayapalem, Khammam-507318, Have Changed MY NAME JARIPULA UDAYASREE W/o. JARIPULA VENKATESWARLU
AJK-714

3+2 స్కీం కలదు


పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా సమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్ : 99854 11262
మెట్‌పల్లి :- సెల్ : 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.40,6.00,9.45
టికెట్ ధర: 175/-, 110/-, 55/-
మల్లికార్జున 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మేఘ 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.45,2.30,5.45,9.30
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
రాజ్యలక్ష్మి 70ఎంఎం - ఉప్పల్ 10.45,2.30,6.15,10.00
వైజయంతి ఎ/సి - నాచారం 10.30,2.00,5.30,9.00
వెంకటరమణ/పద్మావతి - కాచిగూడ 10.30,9.30
జగదాంబ 70 - ఫలక్‌నుమా 11.00,6.30
రామకృష్ణ 35ఎంఎం - అబిడ్స్ 11.00,2.30,6.00,9.30
శ్రీ కృష్ణ 70 ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.45,2.15,6.00,9.30
BR హైటెక్ - మాదాపూర్ 10.45,2.30,6.15,10.00
(టికెట్ ధర: 150/-, 100/- 50/-)
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.30,10.15
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.15,6.00,9.15
తాక్సూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
సూపర్ 70 ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి క.మం ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.15,9.45
రంగ 70ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
సినీపొలిస్ - ఖైరతాబాద్ 11.00,2.30,6.00,9.30
శ్రీసాయిపూజా 70 - సూరారం 11.00,2.00,6.00,9.00
సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ఈశ్వర్ 70 - అత్తాపూర్ 10.45,2.30,6.30,10.15
స్వప్న 70ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,5.50,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 10.45,2.30,6.15,10.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మీ ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.00,2.45,6.30,10.15
శివరంజని 70ఎంఎం - జిల్లెలగూడ 11.00,2.00,6.00,9.00
శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
వెంకటేశ్వర 70ఎంఎం - తూప్రాన్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.40,6.25,10.00
వెంకటేశ్వర 70ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
రాఘవేంద్ర 70ఎంఎం - బీబీనగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 2.30,10.00
శెట్టి సినిమాస్ ఎ/సి - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS RELEASE

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల


వెంకటసాయి 70ఎంఎం ఎ/సి - కీసర
SAI VUSUVAL HOUSE 9849153511/7013388396

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల


NTR CINEMAS 9030161717

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల


సప్తగిరి 70 ఎంఎం - ఎ/సి, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
SRI VIJAYA FILMS

UNANIMOUS EPIC BLOCKBUSTER
విజయవంతమైన 3వ వారం
తగ్గించబడిన టికెట్ రేట్స్
మల్టీప్లెక్స్: 295/-, 350/-, సింగిల్ స్క్రీన్: 175/-,110/-, 50/-


సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ (3D) 11.00,2.30,6.00,9.30
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.15,2.30,6.00,9.30
జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.15,6.15,9.30
తెలుగు 2D
తెలుగు 3D
హిందీ 3D
వెంకటరమణ/పద్మావతి 70 - కాచిగూడ 11.00am
GLOBAL CINEMAS RELEASE

FAMILY ENTERTAINMENT విజయవంతమైన 4వ వారం


శ్రీరామ 70ఎంఎం ఎ/సి - వనపర్తి
భువనేశ్వరి 70ఎంఎం ఎ/సి - విజా
పరమేశ్వరి 70ఎంఎం ఎ/సి - కొత్తకోట
తిరుమల 70ఎంఎం ఎ/సి - గజ్వేల్
నేషనల్ 70ఎంఎం ఎ/సి - కల్వకుర్తి
PARAM JYOTHI FILMS 9848028739

100% FAMILY ENTERTAINMENT HIT SUPER HIT


దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 7.40pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.20pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.10pm
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.50pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.10pm
జిఎస్ఎమ్ - మదీనాగూడ 10.40pm
వెక్టెస్ సత్య - కావాడిగూడ 11.25am
మూవీమ్యాక్స్ - మౌలాలి 11.15am
గలేరియా - పంజాగుట్ట 1.15pm
ఫోరంమాల్ - కూకట్‌పల్లి 4.40pm
SUCHIN CINEMAS 9030161717

డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి

కరీంనగర్ టౌన్, జూలై 15: డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టేందుకు అధికారులకు యువతకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో డ్రగ్స్ నియంత్రణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా స్థాయి అధికారులతో నార్కో కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు కళాశాలల్లో డ్రగ్స్ నియంత్రణ కోసం అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. జిల్లాలో గంజాయి సాగు చేపట్టకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో ని విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవగాహన కల్పించేందకు కాన్షియస్‌నెస్ క్లబ్బులు ఏర్పాటుచేస్తున్నామన్నారు. పోలీసులు గ్రామాల్లో విస్తృతంగా తనిఖీలు, పెట్రోలింగ్ నిర్వహించాల న్నారు. యువత లక్ష్య సాధన కోసం కఠోర శ్రమ చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ పవన్‌కుమార్, కరీంనగర్; హుజూరాబాద్ ఆర్డీవోలు కె మహేశ్వర్, రమేష్‌బాబు, అడిషనల్ డిసిపి లక్ష్మీనారాయణ, ఎక్సైజ్ సూపరింటెంట్ శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారి సుజాత, జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం : ఎస్ఈ

గణేశ్‌నగర్, జూలై 15: విద్యుత్ ప్రజావాణిలో వినియోగదారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఎస్ఈ గంగాధర్ తెలిపారు. సోమవారం విద్యుత్ సర్కిల్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రజావాణిలో 15 ఫిర్యాదులు వచ్చాయన్నారు. విద్యుత్ వినియోగదారులు ఎలాంటి సమస్యలు ఉన్నా సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు చేయాల ని సూచించారు. సర్కిల్ కార్యాలయానికి 8 దరఖాస్తులు రాగా అందులో మూడు దరఖాస్తులు తక్షణమే పరిష్కరించినట్లు తెలిపారు. మూడు టౌన్ డివిజన్‌కు, నాలుగు రూరల్ డివిజన్‌కు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ, స్వప్న, ఏఈ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మందు బాబుల వీరంగం

● ఫర్నిచర్ ధ్వంసం

కోరుట్ల రూరల్, జూలై 15: మండలంలోని దర్మారం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో మందు బాబులు వీరంగం సృష్టిం చారు. ఫర్నిచర్ ధ్వంసం చేసిన సంఘటనపై గ్రామస్థులు మల్లాపూర్ పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేయడంతో పరిశీలన జరిపి కేసు నమోదు చేశారు. పోలీసులు... గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఆదివారం అర్ధరాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మద్యం బాటిళ్లతో వెళ్లి పాఠశాల చివరి తరగతి గదిలో మద్యం సేవించి దానిలో ఉన్న ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. తెచ్చుకు న్న మందు బాటిళ్లను పగులగొట్టి చిందరవందరగా పడేశారు. సోమవారం ఉదయం పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు క్లాస్ రూంలో చిందర వందరగా పడిఉన్న ఫర్నిచర్‌ను చూసి గ్రామస్థులకు, పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలం చేరుకున్న పోలీసులు పరిశీలన జరిపి విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

వెల్గటూర్, జూలై 15: మండలంలోని కిషన్‌రావుపేటకు చెందిన కొత్తపల్లి నవీన్ (24) అనే యువకుడు చికిత్స పొం దుతూ సోమవారం మృతి చెందాడు. ఎస్సై ఉమాసాగర్ తెలిపి న వివరాల ప్రకారం.. మృతుడు నవీన్ తల్లికి మతిస్థిమితం సరి గా లేకపోవడంతో రెండు నెలలుగా ఇంటి వద్దనే ఖాళీగా ఉండ డంతో ఆర్థిక పరిస్థితి దిగజారి ఇల్లు గడవడం కష్టంగా మా రింది. దీంతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 11న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. చికిత్స నిమిత్తం కరీంనగర్‌లో ఓ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడి సోదరుడు కొత్తపల్లి మధు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఒకరిపై హత్యాయత్నం

మల్యాల, జూలై 15: మండలంలోని మ్యాడంపల్లిలో ఆదివా రం రాత్రి ఒకరిపై హత్యాయత్నం జరిగింది. గుర్రం మల్లయ్య అనే వ్యక్తిపై ఇదే గ్రామానికి చెందిన అంజి అనే వ్యక్తి కత్తితో దాడి చేయగా మల్లయ్యకు గాయాలు కావడంతో చికిత్స కోసం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్థులు తెలిపారు. హత్యాయత్నానికి ఇరు కుటుంబాల మధ్య నెలకొన్న గొడవలే కారణమని తెలుస్తోంది. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమం

గణేశ్‌నగర్, జూలై15: విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తామని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ ఎఫ్ఐ) జాతీయ కో-కన్వీనర్ వంగూరి వెంకటేశ్వర్లు అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నట్లు వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నంద గణేష్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా కుమార్ తిరుపతిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం నంద గణేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యూ నివర్శిటీల హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. యూని వర్శిటీలకు రెగ్యులర్ వీసీలను నియమించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

కల్తీ మద్యం, ఆహారంతో అనారోగ్యం

సుభాష్‌నగర్, జూలై 15: కల్తీ మద్యం, కల్తీ ఫుడ్ వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోష్కి శంకర్, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు గాలిపెల్లి శ్రీనివాస్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మకల్ గ్రామంలో ఉన్న వైన్ షాపు నిర్వాహకులు పరిశుభ్రతను పాటించడంలేదని ఆరోపించారు. ఇది వర్షాకాలమని, డెంగ్యూ వంటి విష జ్వరాలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. వైన్‌షాపు నిర్వాహకులు, పర్మిట్ రూం నిర్వహణ సరిగా లేదని, పూర్తి స్థాయిలో శుభ్రపరచక పోవడంతో అందులో మద్యం సేవించడానికి వెళ్లేవారు వ్యాధుల బారిన పడుతున్నారని ఆరోపించారు. వైన్ చుట్టుపక్కల ప్రాంతాల్లో నీరు నిలిచిఉంటుందన్నారు. ఆ దారి గుండా వెళ్లే గ్రామ స్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఎక్సైజ్ అధికారులు వెంటనే ఆ వైన్‌షాపును సందర్శించి కల్తీ మద్యం అమ్మకాన్ని అడ్డుకోవాలని కోరారు.

ఇసుక అక్రమ తరలింపును అరికట్టాలని వినతి

కోరుట్ల రూరల్, జూలై 15: మండలంలోని నాగులపేట గ్రామం నుంచి అక్రమంగా ఇసుక తరలింపును అరికట్టాలని కోరుతూ సోమవారం గ్రామానికి చెందిన యువకులు జిల్లా కలెక్టర్ కార్యాలయం అధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడారు. గ్రామానికి చెందిన యువకులు గ్రామ శివారులోని సైఫన్ ప్రాంతంతో పాటు కథలాపూర్ మండలం తక్కల్లపల్లి శివారులోని వాగు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తూ గ్రామంలో ఎవరు అడిగినా వారిపై నైతిక దాడులకు పాల్పడుతున్నారని ఆరోపిం చారు. గ్రామానికి చెందిన వంతడుపుల స్వామి అనే వ్యక్తి ఇష్టారా జ్యంగా వ్యవహరిస్తూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ అత నిపై ఫిర్యాదు చేసిన వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. అక్రమ రవాణా జరుగుతున్న విష యంపై ఎన్నిమార్లు రెవెన్యూ, పోలీసులకు సమాచారం అందించినా జరిమానాలను విధించి వదిలి పెట్టడంతో వారి ఆగడాలు ఆగడం లేదన్నారు. అక్రమ రవాణా అరికట్టి అక్ర మార్కులపై చర్యలు తీసుకోవాలని యువకులు కోరుతున్నారు.

గోదావరిఖని నుంచి అరుణాచల క్షేత్రానికి సూపర్ లగ్జరీ బస్సు

భగత్‌నగర్, జూలై 15: కరీంనగర్ రీజియన్ పరిధిలోని గోదావరిఖని నుంచి తమిళనాడు రాష్ట్రం అరుణాచల క్షేత్రానికి ఈ నెల 21న గురు పౌర్ణమిని పురస్కరించుకుని సూపర్ లగ్జరీ బస్సు నడిపిస్తున్నట్లు కరీంనగర్ రీజినల్ మేనేజర్ ఎన్.సుచరిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19 శుక్రవారం రాత్రి 7గంటలకు గోదావరిఖనిలో బస్సు బయలుదేరి అదే రోజు రాత్రి 8గంటలకు కరీంనగర్ చేరు కుంటుందన్నారు. కరీంనగర్ నుంచి అరుణాచల క్షేత్రానికి వెళ్లే దారిలో భక్తులు శ్రీకాణిపాకం వరసిద్ధి వినాయక దేవస్థానం, తమిళనాడులోని వేలూరు శ్రీ మహాలక్ష్మి గోల్డె న్ దేవాలయం దర్శనం చేసుకున్న అనంతరం బస్సు 20వ తేదీ శనివారం రాత్రి 8 గంటలకు అరుణాచలం చేరుకుంటుందన్నారు. అరుణాచల గిరి ప్రదక్షిణ దర్శనం అనంతరం 21వ తేదీ సాయంత్రం 5 గంటలకు తిరుగు ప్రయా ణంలో అలంపూర్ గద్వాల్‌లోని జోగులాంబ దేవస్థానం దర్శనం చేసుకుని 22వ తేదీ సాయంత్రం గోదావరిఖని చేరుకుంటుందన్నారు. ఈ బస్సులో గోదావరిఖని నుంచి అరుణాచలంకు పెద్దలకు రూ.4,850, పిల్లలకు రూ.4,050, కరీంనగర్ నుంచి అరుణాలంకు పెద్దలకు 4,500, పిల్లలకు 3,800 ఛార్జీలు ఉంటాయన్నారు. ముందస్తు రిజర్వేషన్ కోసం ఆర్టీసీ వెబ్‌సైట్‌లో సర్వీసు నెంబర్ 69999ను ఎంపిక చేసుకోవాలని కోరారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

సిరిసిల్ల క్రైం, జూలై 15: దేవాలయాల్లో వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో దొంగలను అరెస్ట్ చూపిన అనంతరం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పలు జిల్లాలోని దేవాలయాల్లో చోరీలకు పాల్పడిన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని అంకుసాపూర్ గ్రామానికి చెందిన శివరాత్రి సంపత్(30), వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారానికి చెందిన అల్లెపు పర్శరాం (21) అనే ఇద్దరు దొంగలను అరెస్టు చేశారు. వారి వద్ద 8 తులాల బంగారు అభరణాలు, 2తులాల వెండి అభరణాలు ఒక ద్విచక్రవాహనం, రెండు మొబైల్ ఫోన్స్, ఇనుపరాడ్‌ను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ చెప్పారు. ఈ ఇద్దరు దొంగలపై రాజన్న సిరిసిల్ల జిల్లాలో 12 కేసులు, జగిత్యాల జిల్లాలో 2కేసులు, కరీంనగర్ జిల్లాలో 2కేసులు , సిద్దిపేట జిల్లాలో ఒక కేసు నమోదైందని ఆయన తెలిపారు. హుస్నాబాద్ మండలంలోని అకుసాపూర్ గ్రామానికి చెందిన శివరాత్రి సంపత్ వేములవాడ రూరల్ మండలంలోని ఫాజుల్‌నగర్‌లో ఉంటూ బావుల పూడిక మట్టిపని చేసుకొని జీవిస్తున్న క్రమంలో ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే ఆశతో దొంగతనాల వైపు దృష్టి పెట్టాడన్నారు. ఇతను ముస్తాబాద్ మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో గల పెద్దమ్మగుడి తలుపులు పగుల గొట్టి అమ్మవారి బంగారు పుస్తెలు, వెండి మట్టెలు చోరీకి పాల్పడినట్లు , మరుసటి రోజునే ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామ శివారులోని గొర్ల షెడ్డు నుంచి రెండు గొర్లను ఎత్తుకెళ్లాడన్నారు. ఆ తర్వాత వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారంకు చెందిన పరుశరాంతో స్నేహం ఏర్పడి ఇద్దరు కలిసి దేవాలయాల్లో చోరీలకు పాల్పడాలడని నిర్ణయించుకున్నారన్నారు. చందుర్తి డ్యాం వద్ద గల దుర్గమ్మ ఆలయం, కొడిమ్యాల మండలంలోని తిప్పాయపల్లిలో గల పెద్దమ్మ ఆలయం, బోయిన్‌పల్లి మండలంలోని జగ్గారావుపల్లిలో గల పెద్దమ్మ ఆలయం, వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల గ్రామంలోని పెద్దమ్మ ఆలయం, టెక్స్‌టైల్ పార్క్‌లోని పెద్దమ్మ ఆలయం, ఇల్లంతకుంట మండలంలోని వంతడుపుల గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం, బోయిన్‌పల్లి మండలంలోని మల్లాపూర్ వద్ద గల సీతారామ ఆంజనేయ స్వామి ఆలయం, వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లిలో గల పెద్దమ్మ ఆలయం, ఒడ్యారం గుట్టపై గల రామాలయం, అల్లునూర్‌లోని ఎల్లమ్మ ఆలయం, వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల గ్రామంలోని ఎల్లమ్మఆలయం, కొడిమ్యాల మండలంలోని నల్లగొండ లక్ష్మీనర్సింహస్వామి ఆలయాల్లో ఇద్దరు దొంగలు బంగారు, వెండి ఆభరణాలు చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. ఈ మేరకు సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి, ఇల్లంతకుంట ఎస్ఐ శ్రీకాంత్ బృందంతో ప్రత్యేక బృందంను ఏర్పాటుచేసి ధర్యాప్తు చేపట్టగా ఇద్దరు దొంగలను ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు వద్ద అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.


దొంగల అరెస్ట్ చూపుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

24లోగా పీజీ పరీక్ష ఫీజు చెల్లించాలి

గణేశ్‌నగర్, జూలై 15: ఎస్‌యూ పరిధిలోని ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంబీఏ, ఎంసీఏ రెండో సెమిస్టర్ విద్యార్థులకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా పరీక్ష రుసుం చెల్లించడానికి 24వ తేదీ వరకు గడువు ఉందని పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎన్‌వీ శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 300 రూపాయల అపరాధ రుసుంతో 27వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. పరీక్షలను ఆగస్టులో నిర్వహించనున్నారు.

వర్షం కోసం శివుడికి జలాభిషేకం


గోదావరి నది నుంచి బిందెలతో జలం తీసుకవస్తున్న ఆర్యవైశ్యులు

ధర్మపురి, జూలై 15: వర్షాలు విస్తారంగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ సోమవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ధర్మపురి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివుడికి జలాభిషేకం నిర్వహించారు. స్థానిక ఆర్య వైశ్యులు స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నుంచి మేళ తాళాలతో గోదారవరి వరకు వెళ్లారు. అనంతరం గోదావరి మాతకు ఆలయ వేదపండితులు పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదావరి నదిలో స్నానాలు చేసిన ఆర్య వైశ్యులు బిందెలతో జలాలను తీసుకొచ్చి శివుడిపై పోసి భక్తి శ్రద్ధలతో పూజించారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ శాఖ అధ్యక్షులు మురికి శ్రీనివాస్, పట్టణ వర్తక సంఘం అధ్యక్షుడు అక్కెనపెల్లి రాజేందర్, జిల్లా నాయకులు జక్కు రవీందర్, ఆర్యవైశ్య నిత్యాన్న సత్ర సంఘాల కోశాధికారులు రంగ శంకరయ్య, జక్కు దేవేందర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు జక్కు పద్మ, పట్టణ అధ్యక్షురాలు గందె పద్మ పాల్గొన్నారు.

ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో దొంగల సంచారం?

● సీసీ కెమెరా ఫుటేజ్‌లో ఇద్దరు వ్యక్తుల కదలిక

జ్యోతినగర్, జూలై 15: ఎన్టీపీసీ ఉద్యోగులు నివాసం ఉండే పర్మినెంటు టౌన్‌షిప్(పీటీఎస్)లో ఆదివారం రాత్రి దొంగల సంచారం కలకలం రేపింది. పీటీఎస్‌లోని చాచా నెహ్రూ పార్కు సమీపంలో ఉన్న సి - బ్లాకు క్వార్టర్ల ఏరియాలో ఇద్దరు ముసుగు వేసుకున్న అగంతకుల కదలికలను గుర్తించారు. అర్ధరాత్రి 3 గంటల సమయంలో ముసుగు ధరించిన ఇద్దరు వ్యక్తులు సంచరించినట్లు ఒక అధికారికి చెందిన ఇంటి సీసీ కెమెరాలో రికార్డయింది. అయితే ఆ ఇద్దరు దొంగలు ఎవరి ఇంట్లోనూ చోరీకి పాల్పడలేదు. సీసీ కెమెరా ఫుటేజీని ఎన్టీపీసీకి సంబంధించిన ప్రైవేటు సెక్యురిటీ సిబ్బందికి అందించారు. ఫుటేజీని పరిశీలించిన సెక్యురిటీ సిబ్బంది ఎన్టీపీసీ యాజమాన్యానికి సమాచారం అందించారు. సోమవారం ఎన్టీపీసీ ఎస్టేట్ అధికారులు ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎన్టీపీసీ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ముసుగు వేసుకొని, చేతిలో చోరీకి ఉపయోగించే పరికరాలతో తిరుగుతున్న దృశ్యాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. వారి కదలికల ఆధారంగా అగంతకులు స్థానికులా? లేక ఇతర రాష్ట్రాలకు చెందిన వారా? అని విచారిస్తున్నట్లు సమాచారం. ఏడాది క్రితం ఎన్టీపీసీ పర్మినెంటు టౌన్‌షిప్‌లోనే ఐదు ఇళ్లలో చోరీ జరిగింది. ఇప్పటి వరకు ఆ చోరీకి సంబంధించి ఎలాంటి పురోగతి కనిపించలేదు. మరోసారి దొంగల సంచారం ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో ఉద్యోగులను ఆందోళనకు గురిచేస్తున్నది.



ఎన్టీపీసీ పీటీఎస్‌లో సంచరిస్తున్న ఇద్దరు దొంగలు

హత్యాయత్నం కేసు నమోదు

ఎల్లారెడ్డిపేట, జూలై 15: కుటుంబ కలహాలతో భార్యపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటనలో భర్త ఇస్లావత్ రమేష్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ రమాకాంత్ సోమవారం తెలిపారు. మండలంలోని దేవునిగుట్ట తండాకు చెందిన విజయకు పదేళ్ల క్రితం కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామానికి చెందిన ఇస్లావత్ రమేష్‌తో వివాహమైంది. అదనపు కట్నం కోసం రమేష్ విజయను వేధింపులకు గురిచేయడంతో ఆరేళ్ల క్రితం కేసు నమోదైంది. ఇకనుంచి భార్యను బాగా చూసుకుంటానని పెద్దల సమక్షంలో అంగీకరించి విజయను ఇంటికి తీసుకెళ్లాడు. అతనిలో మార్పు రాకపోవడంతో వా రం రోజుల క్రితం విజయ గొల్లపల్లిలో గది అద్దెకు తీసు కుని పిల్లలతో కలిసి నివసిస్తోంది. ఈ నెల 14 రాత్రి విజ య నివసిస్తున్న ఇంటి వద్దకు చేరుకున్న రమేష్ ఆమెతో గొడవ పడ్డాడు. ఇంటిలో ఉన్న కత్తి తీసుకుని తలపై దాడి చేయడంతో విజయకు తీవ్ర గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పొలాలకు వెళ్లేందుకు దారి ఇవ్వాలని
వాటర్‌ట్యాంక్ ఎక్కిరైతు నిరసన


పురుగుల మందు డబ్బాతో ట్యాంకుపై రైతు


రైతు రాజేందర్

కాల్వశ్రీరాంపూర్, జూలై 15: పొలాలకు వెళ్లేందుకు రైతులకు దారి ఇవ్వాలని ఓ రైతు పురుగుల మందు డబ్బాతో వాటర్‌ట్యాంక్ ఎక్కిన సంఘటన మండలంలోని గంగారంలో జరిగింది. సంఘటన స్థలానికి పోలీసులు, రెవెన్యూ అధికారులు, ఆ గ్రామానికి చెందిన రైతులు, మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డితో పాటు గ్రామస్థులు వాటర్ ట్యాంకు వద్దకు వచ్చారు. సుమారు మూడు గంటల వరకు పురుగుల మందు డబ్బాతో రాజేందర్ వాటర్ ట్యాంక్ పైనే ఉండడంతో గ్రామస్థులు, రాజేందర్ కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు రాజేందర్‌తో ఫోన్‌లో మాట్లాడి దారి కోసం హామీ ఇవ్వడంతో పాటు తహసీల్దార్ జాహేద్ పాషా సంబంధిత ఇరిగేషన్ అధికారులను కాల్వపై భూమి కబ్జా అయిన స్థలం వద్దకు తీసుకు వస్తానని మాట ఇవ్వడంతో అంబాల రాజేందర్ వాటర్ ట్యాంక్ దిగాడు. దీంతో రాజేందర్ కుటుంబ సభ్యులు, రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా రైతు అంబాల రాజేందర్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలనుంచి గ్రామానికి చెందిన యాట ఓదెలు తన వ్యవసాయ భూమి పక్కనున్న దారి నాదేనంటూ దున్ని, రైతులను ఆ బాట నుంచి వెళ్లకుండా చేశాడని పేర్కొన్నారు. దీంతో మూడు సంవత్సరాలుగా సంబంధిత అధికారుల చుట్టూ తిరుగుతున్నా స్పందన కరువైందన్నారు. ఎమ్మెల్యే, తహసీల్దార్ హామీతో వాటర్ ట్యాంక్ దిగినట్టు రాజేందర్ తెలిపారు.

మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి శిక్ష

కోల్‌సిటీ, జూలై 15: మద్యం తాగి వాహనం నడుపుతూ రెండోసారి పట్టుబడిన కొత్తకొండ శంకర్ అనే వ్యక్తికి గోదావరిఖని రెండో అదనపు న్యాయస్థానం న్యాయమూర్తి గురువ వెంకటేష్ సోమవారం మూడు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిన 27మందికి రూ.58వేల జరిమానా విధించినట్టు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వలస కూలీ మృతి

ఎల్లారెడ్డిపేట, జూలై 15: మహారాష్ట్రలోని కొల్లాపూర్ జిల్లా పట్గావ్ గ్రామానికి చెందిన వలస కూలీ సంజయ్‌పూరీ (45) గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందిన సంఘటన ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామ శివారులోని సిరిసిల్ల - కామా రెడ్డి రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, పోలీసుల కథనం మేరకు మహారాష్ట్రలోని కొల్లాపూర్ జిల్లా పట్గావ్ గ్రామనికి చెందిన వలసకూలీ సంజయ్‌పూరీ తన భార్య, సుమారు30 మంది సమీప బంధువులతో 12 రోజుల కిందట గొల్లపల్లి గ్రామానికి వలస వచ్చాడు. గ్రామ శివారులోని పెట్రోల్ బంక్ వద్ద ఓ గదిలో ఉంటూ వరి నాట్లు వేస్తున్నారు. సంజయ్ పూరీ రోడ్డు పక్క నుంచి వెళతుండగా గుర్తు తెలియని ద్విచక్రవాహనం ఢీకొట్టింది. అక్కడే ఉన్న తోటి కూలీలు అతన్ని మండల కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని కరీంనగర్‌కు తరలించాలని వైద్యులు సూచించారు. తోటి కూలీలు సంజయ్ పూరీకి వైద్యం అందించేందుకు స్వగ్రామానికి తరలిస్తుండగా మృతిచెందాడు.

రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

తంగళ్లపల్లి, జూలై 15: పొలం పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వెళ్తున్న రైతును ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో మృతిచెందాడు. బంధువుల కథనం ప్రకారం.. తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేట గ్రామానికి చెందిన బల్లెపు శంకరయ్య (58) సోమవారం సాయంత్రం పొలం పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో గండిలచ్చపేట స్టేజీ మూలమలుపు వద్ద నాగళ్లతో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ద్విచక్రవాహనానికి ఢీకొనడంతో శంకరయ్య తీవ్రంగా గాయపడ్డాడు. జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగానే మృతిచెందాడు. మృతునికి భార్య దేవవ్వ, కొడుకు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఓదెల మల్లన్న క్షేత్రంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

● కన్నుల పండువగా అగ్నిగుండం, పెద్దపట్నం

ఓదెల, జూలై 15: వేదపండితుల మంత్రోచ్చరణ, ఒగ్గు పూజారుల ఢమరుక నాదాలతో శైవక్షేత్రం పంచాక్షరి మంత్రంతో విలసిల్లింది. జిల్లాలో ప్రసిద్ధి గాంచిన భ్రమరాంబ మల్లికార్జునస్వామి క్షేత్రంలో ఆది, సోమవారాల్లో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. పెద్దపట్నం, అగ్ని గుండం మహోత్సవాలు , అధికారులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కన్నులపండువగా నిర్వహించారు. ఆదివారం రాత్రి ఆలయంలో ఒగ్గుపూజారులు పెద్దపట్నం వేసి మల్లికార్జునస్వామి జీవిత చరిత్రను కథ రూపంలో వివరించారు. సోమవారం అగ్నిగుండాన్ని ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు ఆలయంలో వేదపండితులు అర్చకులు, నిత్యోత్సవం , గణపతి పూజ, శివ పుణ్యాహవాచనం, శివ యాగ మండప స్థాపన , భద్రకాళి అవహనం , దక్షయాగం, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం తదితర పూజలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ ధర్మకర్తలు, ఈవో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మేకల మల్లేషం , సీఐ సుబ్బారెడ్డి, పొత్కపల్లి ఎస్ఐ అశోక్‌రెడ్డి , కాల్వశ్రీరాంపూర్ ఎస్ఐ ఓంకార్ యాదవ్ , మంథని ఎస్ఐ వెంకట కృష్ణ , ధర్మకర్తలు కనికిరెడ్డి సతీష్, చింతం వెంకటస్వామి, కర్రె కుమార్, చింతం మొగిలి, బత్తుల రమేష్, మ్యాడగోని శ్రీకాంత్, దాసరి రాజన్న, ఆరెల్లి మొండయ్య, మూడెత్తుల శ్రీనివాస్ ఉన్నారు.


బ్రహ్మోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే విజయరమణరావు

ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్‌పై డీఈ విచారణ

● తరచూ కాలిపోతుండటంపై ఆరా

● 'ఆంధ్రజ్యోతి' కథనానికి విద్యుత్ అధికారుల స్పందన

గంగాధర, జూలై 15: ట్రాన్స్‌ఫార్మర్లు తరచుగా ఎందుకు కాలిపోతున్నాయని కరీంగన్ విద్యుత్ శాఖ టెక్నికల్ డీఈ విజేందర్‌రెడ్డి మండల విద్యుత్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి స్పందించిన ఆయన గంగాధర మండలం వెంకంపల్లిలోని ఎస్ఎస్226, బూరుగుపల్లి ఎస్ఎస్6, ర్యాలపల్లిలో ఎస్ఎస్1, నాగిరెడ్డిపూర్‌లోని ఎస్ఎస్99 ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు గ్రామాల్లో ఎన్ని ఫెయిల్ అయ్యాయి, తరచుగా ఎందుకు జరుగుతోందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను ఎప్పుడు మారుస్తున్నారనే వివరాలు సేకరించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుల నుంచి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈడీఏ సత్యనారాయణరెడ్డి, ఏఈ తిరుపతి, సవాయ్‌నాయక్, సబ్ ఇంజనీర్ మోహన్, లైన్‌మెన్లు ఉన్నారు.


వెంకంపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న డీఈ

యువతి అనుమానాస్పద మృతి

గంగాధర, జూలై15: గంగాధర మండలం గర్షకుర్తిలో ఓ యువతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఇన్ చార్జి ఎస్ఐ సురేందర్ వివరాల ప్రకారం.. గర్షకుర్తి గ్రామానికి చెందిన చిందం మాధురి(23) సోమవారం ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకుని మృతి చెందింది. మాధురి తల్లి తన పెద్ద కూతురు ఇంటికి వెళ్లగా ఇంట్లో ఒక్కతే ఉంది. సోమవారం రాత్రి ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అయితే పీజీ చదువుతున్న మాధవి చనిపోయేంత పిరికిది కాదని, ఆమె మృతిపై అనుమానం ఉందని మృతురాలి మేనమామ సిరిమల్ల రాజేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌చార్జి ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

ఎల్లారెడ్డిపేట, జూలై 15: ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లబొప్పాపూర్ గ్రామ శివారులోని సత్తేపీరీల దర్గా మూలమలుపు వద్ద సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో మండలంలోని గుండారం గ్రామానికి చెందిన వ్యక్తి జజ్జరి దేవరాజుకు తీవ్ర గాయాలపాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దేవరాజు తన ద్విచక్రవాహనంపై గొల్లపల్లి నుంచి గుండారంకు వెళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న కారు అతి వేగంగా ఢీకొట్టింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీతకార్మికుడికి గాయాలు

వేములవాడ టౌన్, జూలై 15 : తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడికి తీవ్రగాయాలైన సంఘటన వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం కోనాయపల్లి గ్రామానికి చెందిన బావుపేట రామస్వామి అనే గీత కార్మికుడు తన వృత్తిలో భాగంగా సోమవారం తాటి చెట్టుపై నుంచి కల్లు తీసేందుకు చెట్టుపైకి వెళ్లాడు. ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారీపడటంతో కాలు విరిగి తీవ్రగాయాలైనట్లు తెలిపారు. గమనించిన స్థానికులు వెంటనే 108 ద్వారా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కారు ... తప్పిన ప్రమాదం

వేములవాడ టౌన్, జూలై 15 : ఆర్టీసీ బస్సును కారు వెనుక నుంచి ఢీకొట్టిన సంఘటన వేములవాడ మండలం సంకెపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కరీంనగర్ నుంచి వేములవాడకు వస్తుండగా, కరీంనగర్ నుంచి ఎల్లారెడ్డిపేటకు కారు వెళుతుంది. ఈ క్రమంలో ముందు వెళుతున్న ఆర్టీసీ బస్సు సడెన్‌గా నిలిపివేయడంతో వెనుకనుంచి స్పీడ్‌గా వస్తున్న కారు బస్సును ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఎవరికి గాయాలు కాలేదు. ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కారు ముందటి బాగం పూర్తిగా ధ్వంసం కాగా కారులో వున్న డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు.

గుర్తుతెలియని వృద్ధురాలి మృతి

కరీంనగర్ క్రైం, జూలై 15 : కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్‌లో హైదరాబాద్ ప్లాట్‌ఫాం(16) వద్ద స్పృహకోల్పోయిన గుర్తుతెలియని వృద్ధురాలు(కమల) ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందిందని ఒకటో టౌన్ పోలీసులు తెలిపారు. సోమవారం ఉదయం 6:30 గంటల సమయంలో బస్టాండ్‌లో స్పృహ కోల్పోయిన వృద్ధురాలును 108 సిబ్బంది కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా తన పేరు కమలగా పేర్కొన్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిగా డాక్టర్ పరీక్షించి మరణించినట్లు వెల్లడించారన్నారు. వృద్ధురాలు బస్టాండ్ పరిసరాలలో భిక్షాటన చేసి రాత్రి సమయంలో బస్టాండ్‌లో నిదిస్తుందని స్థానికుల ద్వారా వెల్లడైందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చ్యురీ గదిలో భద్రపరిచామన్నారు. మృతురాలిని గుర్తించినవారు కరీంనగర్ ఒకటో టౌన్ సీఐ 8712670761, 9908440822కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.


కొలిమికుంట వద్ద రహదారిపై గుంతలు


చొప్పదండి వద్ద ప్రమాదకరంగా ఉన్న రహదారి

గుంతలున్నాయ్.. జాగ్రత్త

● ప్రమాదకరంగా రాయపట్నం రహదారి ● ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

● మరమ్మతులు చేపట్టని అధికారులు

చొప్పదండి,జూలై15:ఆరు జిల్లాలకు వారధిగా నిలుస్తున్న రాయపట్నం రహదారిని పట్టించుకునే వారు కరువయ్యారు.ప్రతినిత్యం వందలాది వహనాలు,వేలాది మంది ప్రజలు ఈ రహదారి మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు.చొప్పదండి మండల పరిధిలో రహదారి 15కిలోమీటర్ల దూరం ఉండగా పలు చోట్ల గుంతలు పడగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.రెండేళ్ళ క్రితం రహదారికి మరమత్తులు చేపట్టగా చిన్న వర్షానికే పలు చోట్ల గుంతలు పడ్డాయి.చొప్పదండి లోని గుమ్లాపూర్ క్రాస్ రోడ్డు వద్ద మరమత్తులు చేపట్టకపోవడంతో దాదాపు అర కిలోమీటర్ మేరకు రహదారి ధ్వంసం అయ్యింది.ఇక్కడ తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.రుక్మాపూర్,కొలిమికుంట శివార్లలో పలు చోట్ల గుంతలు పడగా ఇప్పటికైనా అదికారులు స్పందించి రహధారికి మరమత్తులు చేపట్టాలాని ప్రజలు కొరుతున్నారు.


రుక్మాపూర్ వద్ద ప్రమాదకరంగా ఉన్న గుంత

ఎస్సారెస్పీలోకి పెరుగుతున్న వరద

● ప్రాజెక్టులోకి 3,831 క్యూసెక్కుల నీరు

జగిత్యాల, జూలై 15 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లో పెరుగుతోంది. సోమవారం వరద నీరు చేరుతుండడంతో ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో పాటు, బాబ్లీ గేట్లు ఎత్తివేయడంతో ఎస్సారెస్పీలోకి 3,831 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటి నిల్వ 90.323 సామర్థ్యానికి ప్రస్తుతం 13.078 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గత యేడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 19.850 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాగా మిషన్ భగీరథ, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 494 క్యూసెక్కుల నీటిని వదిలారు. జూన్ 1వ తేదీ నుంచి ఇప్పటివరకు ప్రాజెక్టులోకి 7.381 టీఎంసీల వరద నీరు వచ్చి చేరింది.

యువతిని వేధించిన వ్యక్తిపై కేసు

ఇల్లందకుంట, జూలై 15: టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల రవీందర్‌పై ఇల్లందకుంట పోలీస్‌స్టేషన్లో సోమవారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లె గ్రామానికి చెందిన ఓ యువతిని సెల్‌ఫోన్‌లో వేధించగా, యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు.

వృద్ధుడి మృతి

శంకరపట్నం, జూలై 15: మండలంలోని కన్నాపూర్‌లో కారు ఢీకొని చికిత్స పొందుతూ మతిస్థిమితం లేని వృద్ధుడు మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. నక్క గట్టయ్య (72) అనే మతిస్థిమితం సరిగాలేని వృద్ధుడిని ఇటీవల కన్నాపూర్ గ్రామంలో కారు ఢీకొట్టింది. చికిత్స చేయించి ఆస్పత్రి నుంచి రెండురోజుల క్రితం ఇంటికి తీసుకువచ్చారు. పరిస్థితి విషమించి సోమవారం ఇంటి వద్ద మృతి చెందాడు.

సంక్షేమం, అభివృద్ధిలో మంథనిని ఆదర్శంగా నిలుపుతాం

- పర్యావరణాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత
- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

మంథని, జూలై 15: అభివృద్ధి, సంక్షేమం అమలులో మంథని ప్రాంతాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. స్థానిక పోచమ్మ వాడలో ఎనిమిది లక్షల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్‌తో పాటు 25 కిలో మీటర్ పైప్‌లైన్ నిర్మాణ పనులకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో కలిసి కలిసి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక గురుకుల పాఠశాల ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. మంథని పట్టణ వాసులకు తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు అమృత్ పథకం ద్వారా రూ. 12.10 కోట్లతో 8 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్, 25 కిలోమీటర్ల పైప్‌లైన్ పనులు చేపట్టామని తెలిపారు. మంథని ప్రాంతంలో బడుగు, బలహీనవర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని, రాష్ట్రంలోనే మంథని ప్రాంతాన్ని సంక్షేమం, అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ఎంపీతో కలిసి పని చేస్తున్నామన్నారు. మంథని పట్టణంలో ఉన్న వార్డులకు కోటి రూపాయల చొప్పున అందించి మిగిలిన రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. ఆధునాతన హంగులతో 4 కోట్లతో వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం చేపట్టామని, 15 రోజులలోపు పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. మూడు కోట్ల రూపాయలతో పురపాలక సంఘం కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామని, దీనికి 10 రోజుల లోపు శంకుస్థాపన చేసే విధంగా పనులు మొదలు పెట్టాలని సూచించారు. డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం రెండు కోట్ల రూపాయలతో ఎక్లాస్‌పూర్ శివారున షెడ్స్ నిర్మిస్తామన్నారు. మంథని పట్టణంలో సోలార్ విద్యుత్ దీపాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అభివృద్ధి పనులు ప్రజాప్రతినిధుల నుంచి ఎటువంటి ఇబ్బందులు ఎదురు కావని, పోచమ్మవాడలో చేపట్టిన వాటర్ ట్యాంక్, పైప్ లైన్ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రజాపాలన దరఖాస్తులలో ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారు ఎంతమంది, ఇండ్లు, ఇంటి స్థలం లేనివారు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు జాబితా సిద్ధం చేయాలని, ఆ దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాస్తవిక పరిస్థితులతో కూడిన రిపోర్ట్ రూపొందించాలన్నారు.



ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ వంశీకృష్ణ, కలెక్టర్ శ్రీహర్ష, మొక్కలు నాటుతున్న మంత్రి, ఎంపీ

యువకులు టెన్నిస్ ఆడుకునేందుకు సింథటిక్ కోర్టు, పట్టణంలో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, దానికి సంబంధించి అవసరమైన స్థలం సిద్ధం చేయాలన్నారు. మంథని పట్టణ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. వర్షాలు సరైన సమయానికి పడాలని, ఉష్ణోగ్రతలు తగ్గాలని, మన పర్యావరణాన్ని మనం కాపాడుకోవాలని, దీని కోసం మొక్కల పెంపకం చాలా కీలకమన్నారు. ప్రతి పౌరుడు తమ బాధ్యతగా పచ్చదనాన్ని పెంచాలన్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారి మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి మంథనికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. మంథని పట్టణంలో పైప్‌లైన్ వేసి రెండువేల ఇండ్లకు నూతనంగా నల్లా కనెక్షన్లు అందించడం జరుగుతుందని, పనులను నాణ్యతతో సంబంధిత ఏజెన్సీలు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ, మంథని మునిసిపల్ చైర్‌పర్సన్ పెంద్రి రమ-సురేష్‌రెడ్డి, ఆర్డీవో వి హనుమానాయక్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పోలీసుల వైఖరితో పీఏసీఎస్ చైర్మన్ నిరసన..

మంథని: రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పర్యటనలో పోలీసుల వైఖరికి పట్ల అసహనం వ్యక్తం చేస్తూ మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ నిసరన వ్యక్తం చేశారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా స్థానిక పోచమ్మవాడలో వాటర్ ట్యాంక్, పైపులైన్ నిర్మాణ పనుల శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాన్ని బయలుదేరగా మంత్రి వెంట పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ సైతం తన వాహనంలో కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తుండగా మంథని ఎస్ఐ వెంకటకృష్ణ వాహనాన్ని నిలిపివేశారు. పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ వాహనాన్ని వెళ్లకుండా అడ్డుగా నిలిచి పక్కకు తీయాలని సూచించారు. దీంతో కొత్త శ్రీనివాస్ కారు దిగి ఇతర మండలాలకు సంబంధించిన నాయకుల కార్లు వెళ్తుంటే నా వాహనాన్ని మాత్రం ఎందుకు ఆపుతున్నారని.. వాహనాన్ని వెళ్లనీయాల్సిందిగా కోరగా ఎస్ఐ వినలేదు. దీంతో కొత్త శ్రీనివాస్ రోడ్డుపైనే భైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు కలగజేసుకొని కొత్త శ్రీనివాసును సముదాయించారు. దీంతో శాంతించిన కొత్త శ్రీనివాస్ వాహనంలో ఎక్కి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ విషయంపై ఎస్ఐ వెంకటకృష్ణను వివరణ కోరగా వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటం కారణంగా సింగిల్ విండ్ చైర్మన్ శ్రీనివాస్ వాహనం నిలిపివేశామని, తిరిగి పంపించామన్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్

పెద్దపల్లిటౌన్, జూలై 15: జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఏసీపీ జి.క్రిష్ణ, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్‌కుమార్, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ

కమాన్‌పూర్, జూలై 15: మండలంలోని జూలపల్లి గ్రామంలో వేర్వేరు కారణాలతో మృతిచెందిన మృతుల కుటుంబాలకు సోమవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించారు. పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెమినిగౌడ్ తండ్రి వడ్లకొండ కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందగా దశదిన కార్యక్రమానికి, జూలపల్లి మాజీ ఎంపీటీసీ వేముల పోశెట్టి, కొంకటి అంజయ్య, కమాన్‌పూర్ గ్రామంలో మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యూసఫ్‌లల్లు తండ్రి ఇస్మాయిల్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీ, ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావులు పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. అలాగే జూలపల్లి గ్రామానికి చెందిన బొల్లపల్లి కొమురయ్య, ఆడెపు శ్యామ్, కమాన్‌పూర్ గ్రామానికి చెందిన కుక్క దేవానంద్‌లు అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

● రోడ్డు నిర్మించాలని వినతి

మండలంలోని జూలపల్లి గ్రామానికి వచ్చిన మంత్రి శ్రీధర్‌బాబుకు మత్స్య పారిశ్రామిక కార్యవర్గ సభ్యులు వినతి పత్రం సమర్పించారు. ఐకేపి బిల్డింగ్ నుంచి పెద్ద చెరువు వరకు మత్స్య పారిశ్రామిక సంఘం సభ్యులు, గ్రామ రైతుల సౌకర్యార్థం మెటల్ రోడ్డు, మూడు కల్వర్టుల నిర్మాణం చేయాలని వినతి పత్రంలో కోరారు.

దివ్యాంగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

సుల్తానాబాద్, జూలై 15: పదో తరగతి పూర్తి చేసి సదరం సర్టిఫికెట్ కలిగి ఉన్న దివ్యాంగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తామని శ్రీవాణి విద్యాసంస్థల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీవాణి డిగ్రీ, పీజీ విద్యా సంస్థలు, హైదరాబాద్‌కు చెందిన గణ సొసైటీ వారి ఆధ్వర్యంలో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, స్కిల్ కౌన్సిల్ ఫర్ పర్సన్స్ విత్ డిజెబిలిటీ వారి సహకారంతో డేటా ఎంట్రీ ఆపరేటర్, రిటైల్ సేల్స్ అసోసియేట్ కోర్సులలో ఉచిత శిక్షణ ఇస్తామనాన్నరు. ఆసక్తి గల వారు సుల్తానాబాద్‌లోని శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాలలను సంప్రదించాలని సూచించారు. రెండు నెలల పాటు ఇచ్చే ఉచిత శిక్షణలో చేరే వారికి ఉచిత హాస్టల్ వసతి సౌకర్యం కూడా కల్పిస్తామని, ఐదు వేల రూపాయల స్కాలర్‌షిప్‌తో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇటీవల మొదటి బ్యాచ్ పూర్తయిందని తెలిపారు. రెండో బ్యాచ్ వారికి ప్రవేశాలు జరుగుతున్నాయని, వివరాలకు 9642582185, 9618888357, 9866810763 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

సుల్తానాబాద్, జూలై 15: జిల్లాలోని సహకార సంఘాలలో తాత్కాలిక ఉద్యోగులుగా పనిచేస్తున్న వారందరినీ రెగ్యులరైజ్ చేయించాలని తాత్కాలిక ఉద్యోగులు సహకార సంఘాల ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు బొంగోని శంకరయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు కేశెట్టి విక్రమ్‌లను కోరారు. సుల్తానాబాద్ మండలంలోని కనుకుల సహకార సంఘ కార్యాలయం సోమవారం జరిగిన ఉద్యోగుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శంకరయ్య, జిల్లా అధ్యక్షులు విక్రమ్‌లను ఘనంగా సన్మానించారు. అనంతరం తాత్కాలిక ఉద్యోగులుగా పనిచేస్తున్న వారి సమస్యల గురించి సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో ఉద్యోగులు నగేష్, క్రాంతి, శివ, రాజు, బాలక్రిష్ణ, మహేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శంకరయ్య మాట్లాడుతూ తాత్కాలిక ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయించేందుకు కృషి చేస్తానని అన్నారు.

నియామకం

పెద్దపల్లిటౌన్, జూలై 15: హిందూవాహిని సంఘటన్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా ఎన్టీపీసీకి చెందిన కటకం అంజనీసుధా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు మద్దూరు భార్గవిరెడ్డి సోమవారం నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా అంజనీసుధా మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షురాలు భార్గవిరెడ్డి, హిందూవాహిని జిల్లా సహ సంయోజక్ వియ్యంకార్ సాయికుమార్, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

స్క్రాప్ దుకాణ నిర్వాహకులతో సమావేశం

పెద్దపల్లిటౌన్, జూలై 15: పట్టణంలోని తుక్కు ఇనుప సామాను వ్యాపారస్తులతో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. తుక్కు ఇనుప సామాను రోడ్ల మీద, ఇంటి పరిసరాల్లో నిల్వ చేయవద్దని సూచించారు. తుక్కు ఇనుప సామానులో నీరు చేరి దోమలు, కీటకాలు వృద్ధి చెంది ప్రజారోగ్యాలు దెబ్బతింటాయని వివరించారు. నిర్లక్ష్యం వహిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటివరకు నిల్వ చేసిన ఇనుప తుక్కును వెంటనే తొలగించాలని సూచించారు. వ్యాపారాలు పట్టణ కేంద్రంలో కాకుండా శివారుల్లో కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ ఏఈ సతీష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

కోల్‌సిటీటౌన్, జూలై 15: హైదరాబాద్ ఎల్బీనగర్‌లో కేబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఈనెల 26 నుంచి జరగనున్న ఫొటో ట్రేడ్ ఎక్స్‌పోకు సంబంధించిన పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. గోదావరిఖనిలోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు రెడ్డి భాస్కర్, తెలంగాణ రాష్ట్ర మహిళా ప్రధానకార్యదర్శి డీవీఆర్ తులసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరిఖని ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26తేదీ నుంచి 28వరకు 400లకు పైగా స్టాల్స్‌తో అతిపెద్ద ట్రేడ్ ఎక్స్‌పో అని పేర్కొన్నారు. జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐదు బస్సులు బయలు దేరుతున్నాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శనిగరపు మల్లేష్, కోశాధికారి బండారి ప్రసాద్, తోగటి శ్రీధర్, మహేష్, రామగిరి శ్రీనివాస్, శ్యాంప్రసాద్, కోడి రామకృష్ణ, నామని గణేష్, ఆరెల్లి శ్రీధర్, నరేష్ పాల్గొన్నారు.

మేజిక్ రాజాకు అవార్డు

కోల్‌సిటీటౌన్, జూలై 15: గోదావరిఖనికి చెందిన ఇంద్రజాలికుడు మేజిక్ రాజాకు అరుదైన గౌరవం దక్కింది. ఏపీ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14న ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో జరిగిన 40వ ఇంద్రజాల మహోత్సవంలో మేజిక్ రాజాను సత్కరించి విశిష్ట మెజీషియన్ అవార్డుతో సత్కరించింది. 40ఏళ్లుగా మెజీషియన్‌గా ఎన్నో సేవలందిస్తున్నారని కొనియాడారు. మేజిక్ రాజాకు ఉమ్మడి జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్, స్మైల్ ప్లీజ్‌లాఫింగ్ క్లబ్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు.

పదవి ఉన్నా లేకున్నా ప్రజలతోనే మమేకం

కాల్వశ్రీరాంపూర్, జూలై 15: పదవి ఉన్న లేకున్నా ప్రజలతోనే మమేకమై ఉంటున్నానని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్ అన్నారు. సారయ్యగౌడ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం మండలంలోని 24గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. మండల కేంద్రంలో సారయ్యగౌడ్ కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. సారయ్యగౌడ్‌ను కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ పదవితో సంబంధం లేకుండా ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తున్నానన్నారు. ఎమ్మెల్యే విజయ రమణా రావు సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తున్నా నన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేనసదయ్య, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, నాయకులు బంగారు రమేష్, ఆరెల్లి రమేష్, మాదాసు సతీష్, గోలి సుధాకర్, శివరామకృష్ణ, పోశాల సదానందం, కలవేన రమేష్, రావి సదానందం, అటికం శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సుల్తానాబాద్, జూలై 15: రాష్ట్ర ప్రభుత్వం చిన్నారుల ఆరోగ్య పరిపుష్టి కోసం అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, సుల్తానాబాద్ మండల ప్రత్యేకాధికారి జగన్మోహన్ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అమ్మబాట..అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లిలో సోమవారం జగన్మోహన్ రావు ప్రారంభించారు. అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమం ఈ నెల 15 నుంచి 20 వరకు కొనసాగుతుందని అర్హులైన చిన్నారలును అంగన్‌వాడీలో చేర్పించేందుకు పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దివ్యదర్శన్ రావు, ఎంపీఓ పయాజ్‌అలీ, అంగన్‌వాడీ సూపర్ వైజర్ స్వరూపరాణి, సెక్రటరీ ప్రశాంత్, స్వర్ణలత, రమాదేవి మాధవి పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్/ఎలిగేడు: పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ అంగన్‌వాడి కేంద్రం-1లో, ఎలిగేడు మండల కేంద్రంలోని ఒకటో అంగన్వాడీ కేంద్రాల్లో అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో చిన్నారులతో కలిసి ఉపాధ్యాయులు, అధికారులు ర్యాలీ తీశారు. అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులను చేర్పించాలని, ప్రభుత్వం చేపట్టే నూతన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శ్రీదేవి, పంచాయతీ


రాఘవపూర్‌లో ర్యాలీలో పాల్గొన్న చిన్నారులు, సిబ్బంది

కార్యదర్శి శ్రీధర్, అంగన్వాడీ ఎలిగేడు మండల సూపర్‌వైజర్ సూర్యకళ, అంగన్వాడీ టీచర్ తాటిపల్లి జ్యోతి, గ్రామపంచాయతీ కార్యదర్శి సౌమ్య పాల్గొన్నారు.

దోమల నివారణకు పరిసరాల పరిశుభ్రత పాటించాలి

సుల్తానాబాద్, జూలై 15: దోమల నివారణకు, సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్‌కుమార్ సూచించారు. సుల్తానాబాద్ మండలంలోని చిన్నకలువల గ్రామంలో జ్వరాలతో ప్రజలు బాధపడుతున్న నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం మూడు బృందాలు గ్రామంలో నివారణ చర్యలు చేపట్టారు. దాంతో పాటు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని డీఎంహెచ్‌వో ప్రమోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పలు గ్రామాల్లో జ్వరాలు సోకిన సందర్భాల్లో ఎక్కువగా నీటి నిల్వ వల్ల, పరిశుభ్రత లోపించడం ప్రధాన కారణంగా తేలిందన్నారు. తమ బృందాలు పలు గ్రామాల్లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తూ నిల్వ ఉన్న నీటిని పారబోయిస్తున్నారని తెలిపారు. దాంతో పాటు ఇంటి పరిసరాలలో నీరు నిల్వఉండకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. నీరు నిల్వ ఉన్న పాత్రల ద్వారా దోమలు వృద్ధి చెంది వాటి ద్వారా ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాల బారిన పడుతున్నారని తెలిపారు.

పెద్దపల్లి రూరల్: గ్రామాల్లో ఎక్కడ చూసినా ఇళ్ల చుట్టూ ముళ్లపొదలు, చెత్త చెదారంతో పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, ప్రజలే ముందుకొచ్చి తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెద్దపల్లి ఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి గంగయ్య అన్నారు. సోమవారం మండలంలోని పాలితం, కాసులపల్లి గ్రామాల్లో పారిశుధ్యం, పరిశుభ్రత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అంటు వ్యాధులు, రోగాలు దరిచేరకుండా ఉంటాయని సూచించారు. అధికారులు గ్రామాల్లోని వార్డుల్లో బ్లీచింగ్ వేయడంతో పాటు దోమలు వృద్ధి


పాలితంలో ఇంటి పరిసరాలను పరిశీలిస్తున్న ఆర్డీవో గంగయ్య

చెందకుండా ఫాగింగ్ చేయించాలని సూచించారు. ఆర్డీవో వెంట ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో సుదర్శన్, పంచాయతీ కార్యదర్శులు గీత, ప్రశాంత్, పలు శాఖల సిబ్బంది ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్: మండలంలో సోమవారం స్పెషల్ డ్రై డే ప్రోగ్రాం జరిగింది. ఈ సందర్భంగా గ్రామాల్లోని వాడలు తిరుగుతూ పరిసరాల శుభ్రతపై, రోగాలు రాకుండా ఆరోగ్యంగా ఉండే విధంగా గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహనాచారి, తహసీల్దార్ జాహెద్ పాషా, ఎంపీవో గోవర్ధన్, డాక్టర్లు శ్రీనివాస్, మహేందర్, పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, హెచ్ఈవో లక్ష్మణ్, హెల్త్ సూపర్‌వైజర్ సరోజన, ఏఎన్ఎంలు సునీత, కవిత, శైలజ, పద్మ, సరోజన, సుధా, వాణి సునంద, విజయ, శోభ, సరిత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, జూలై 15: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. తాను చేపట్టిన రచ్చబండ కార్యక్రమంలో భాగంగా సోమవారం కార్పొరేషన్ 9వ డివిజన్ జనగామ గ్రామంలో చందర్ పర్యటించి ప్రజలకు కలిశారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, అమలు విషయంపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి హామీని విస్మరించారని, ఇదేమిటని ప్రశ్నించిన నిరుద్యోగులపై లాఠీలతో దాడులు చేస్తూ జైళ్లకు పంపుతున్నారన్నారు. నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సింగరేణి దత్తత గ్రామం జనగామలో ప్రజలకు అన్నిరకాల వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జనగామ కవితసరోజిని, బీఆర్ఎస్ నాయకులు జనగామ నర్సయ్య, నారాయణదాసు మారుతి, బొడ్డుపెల్లి శ్రీనివాస్, నట్టు శ్రీనివాస్, మారం వెంకటేష్, ఓదెలు, కిరణ్ పాల్గొన్నారు.

ఐక్య స్వచ్ఛంద సంస్థల కమిటీ ఎన్నిక

కోల్‌సిటీటౌన్, జూలై 15: రామగుండం నియోజకవర్గ ఐక్య స్వచ్ఛంద సంస్థల నూతన కమిటీ అధ్యక్షుడిగా మంచికట్ల దయాకర్, ప్రధానకార్యదర్శిగా పల్లేర్ల రమేష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖనిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రామగుండం నియోజకవర్గ ఐక్య స్వచ్ఛంద సంస్థల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సమస్యలపై, చేపట్టాల్సిన సేవ కార్యక్రమాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలిగా గోలివాడ చంద్రకళ, సహాయకార్యదర్శిగా సంధ్యారెడ్డి, సంతోషరెడ్డి, కోశాధికారిగా మద్దెల దినేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జక్కిని శ్రీలత, కొమ్మ చందు యాదవ్, అరవింద్, సుద్దాల అనురాజ్, కంది సుజాత పాల్గొన్నారు.



అద్దె వాహన డ్రైవర్ల సమ్మె


సమ్మెకు దిగిన అద్దె వాహన డ్రైవర్లు

యైటింక్లయిన్‌కాలనీ, జూలై 15: ఆర్జీ-2 ఏరియా, ఓసీపీ-1 ప్రాజెక్టులో అద్దె వాహన డ్రైవర్లు తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ సోమవారం సమ్మె చేశారు. ఓసీపీ-3 కృషిభవన్‌లో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు బుర్ర తిరుపతి మాట్లాడారు. అద్దె వాహన డ్రైవర్లకు కనీస వేతనాలు అందడం లేదని, చట్టబద్ధ హక్కులు, సీఎంపీఎఫ్, వైద్య సేవలు కల్పించడం లేదని అన్నారు. డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో సింగరేణి వ్యాప్తంగా అద్దె వాహనాలు నిలిపివేశామని, డ్రైవర్లు విధులకు దూరంగా ఉండి సమ్మె విజయవంతం చేసినట్టు బుర్ర తిరుపతి పేర్కొన్నారు. ఏఐటీయూసీ సెంట్రల్ కమిటీ నాయకులు ఎల్ ప్రకాష్, రాజారత్నం, ఆర్జీ-2 బ్రాంచి సెక్రెటరీ జీ రవీందర్ డ్రైవర్ల సమ్మెకు మద్దతు ప్రకటించారు. వారి ఆందోళనలకు యూనియన్ అండగా ఉంటుందని అన్నారు.

ఓసీపీ-1ను సందర్శించిన రెస్క్యూ జీఎం

యైటింక్లయిన్‌కాలనీ, జూలై 15: సింగరేణి రెస్క్యూ జీఎం శ్రీనివాసరెడ్డి సోమవారం ఓసీపీ-1 ప్రాజెక్టును సందర్శించారు. మ్యాప్ ద్వారా ప్రాజెక్టు పనిస్థలాలు, బ్లాస్టింగ్ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. కొత్తగా ప్రారంభం కానున్న రామగుండం కోల్‌మైన్, జీడీకే ఓసీపీ-1 విస్తరణ కోసం ప్రతిపాదనలు, సర్వే చేసిన ప్రాంతాలను మ్యాప్ ద్వారా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ప్రాజెక్టు ఉత్పత్తి వివరాలు, యంత్రాల పనితీరు, వినియోగం, బ్లాస్టింగ్ మెటీరియల్, బొగ్గు ఉత్పత్తి అంశాలపై అధికారులతో చర్చించారు. రెస్క్యూ జీఎం వెంట ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ, మేనేజర్ ఉదయ్‌హరిజన్, ఇంచార్జి పీఈ జ్ఞానేశ్వర్, సేఫ్టీ అధికారి శ్రీనివాస్ ఉన్నారు.

కార్మికుల క్వార్టర్ల కూల్చివేత సహేతుకం కాదు

- కార్మికులకు సమయం ఇవ్వాలి
- బీఆర్ఎస్ నేత కౌశిక హరి

గోదావరిఖని, జూలై 15: గోదావరిఖనిలో రోడ్డు వెడల్పు కోసం సింగరేణి క్వార్టర్ల కూల్చివేత సహేతుకంగా లేదని, అమానవీయంగా సింగరేణి, పోలీసులు వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి అన్నారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో కౌశిక హరితో పాటు బాధితుల పక్షాన తోట వేణు, నల్లూరి రమేష్ తదితరులు పాల్గొని మాట్లాడారు. క్వార్టర్లను తీసుకునే హక్కు సింగరేణికి ఉన్నప్పటికీ ఖాళీ చేసే అవకాశం కార్మికులకు కల్పించకుండా, సరైన క్వార్టర్లను ప్రత్యామ్నాయంగా చూపకుండా కూల్చివేతలు మొదలు పెట్టడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఏకవ్యాఖ్య తీర్మానంతో ఇటు సింగరేణిలో అటు కార్పొరేషన్‌లో ఎలాంటి చట్టపరమైన నిర్ణయాలు తీసుకోకుండా క్వార్టర్లను కూల్చివేసి కార్మికులను రోడ్డున పడవేయడం సహేతుకం కాదన్నారు. వృద్ధులు, పిల్లలు నివాసముంటున్న క్వార్టర్లలో నోటీసులు లేకుండా కరెంటు కట్ చేయడం, నీళ్లు బంద్ చేయడం సింగరేణికి తగదని హితవు చెప్పారు. కార్మికులకు అనువైన క్వార్టర్లను కేటాయించి, క్వార్టర్లు ఖాళీ


సమావేశంలో మాట్లాడుతున్న కౌశిక హరి

చేసేందుకు మూడు నాలుగు నెలల గడువు ఇవ్వాలని కౌశిక హరి డిమాండ్ చేశారు. అభివృద్ధికి తాము వ్యతిరేకులం కాదని, కానీ పోలీసులు, సింగరేణి యాజమాన్యం దుందుడుకుగా కార్మికుల క్వార్టర్ల మీద ప్రొక్లెయిన్లతో దాడులు చేయడం సబబు కాదన్నారు. రోడ్ల వెడల్పు కార్యక్రమం వెనుక కుట్ర కోణం ఉన్నదని, క్వార్టర్లు తొలగించిన స్థలంలో కార్పొరేట్, ప్రైవేట్ వ్యక్తులను దింపేందుకు ప్రయత్నం జరుగుతున్నదని వారు ఆరోపించారు. విలేకరుల సమావేశంలో క్వార్టర్లలో నివాసముండే శంకర్, భాస్కర్, నవీన్, కృష్ణతేజ, జడ్సన్ రాజు పాల్గొన్నారు.

ఆరోగ్య జాగ్రత్తలపై కార్మికులకు అవగాహన


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ సుమన్

గోదావరిఖని, జూలై 15: ఆర్జీ-1 ఏరియా జీడీకే11ఇంక్లైన్ వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సోమవారం ఏరియా హాస్పిటల్ డీవైసీఎంఓ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో ఆసుపత్రి వైద్యులు కాంట్రాక్టు కార్మికులకు అవగాహన కల్పించారు. గని వద్ద కాంట్రాక్టు కార్మికులకు హెల్త్ స్ర్కీనింగ్ క్యాంపు నిర్వహించి వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుమన్ మాట్లాడుతూ వర్షా కాలంలో అనారోగ్యాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివిధ జ్వరాలు వాటి లక్షణాలు చికిత్స గురించి వివరించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. లేదంటే వీటి ద్వారా దోమలు ఎక్కువగా వృద్ధి చెంది వాటి ద్వారా చికెన్ గున్య, డెంగీ వంటి జ్వరాలు సోకే ప్రమాదం ఉందన్నారు. వర్షంలో వెళ్లాల్సి వచ్చినప్పుడు రెయిన్‌కోట్, గొడుగు, ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. తాజా పళ్లు, కూరగాయలు, బీన్స్ వంటి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తీసుకోవాన్నారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ నెహ్రూ, ఎస్ఓ టీ మల్లేశం, పిట్ ఇంజనీర్ ఈ రాకేష్, సంక్షేమ అధికారి రవీందర్, ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ సంపత్, అధికారులు, సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.